
మృత్యుంజయ స్తోత్రమ్





సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



మృత్యుంజయ స్తోత్రమ్

01. శంభో! మహాదేవ! శంభో మహాదేవ!
శంభో! మహాదేవ! గంగాధరా!
మృత్యుంజయా! పాహి మృత్యుంజయా!
పాహి మృత్యుంజయా! పాహి మృత్యుంజయా!
శంభో! మహాదేవ! శంభో మహాదేవ!
శంభో! మహాదేవ! గంగాధరా!
మృత్యుంజయా! పాహి మృత్యుంజయా!
పాహి మృత్యుంజయా! పాహి మృత్యుంజయా!

– – –

02. అద్రీశజాధీశ! విద్రావితాఘౌఘ!
భద్రాకృతే పాహి మృత్యుంజయా!
ఆకాశ కేశా మరాధీశ వంద్య!
త్రిలోకేశ్వరా! పాహి మృత్యుంజయా!

03. ఇందూపలేందు ప్రభోత్ఫుల్ల కుందార విందాకృతే!
పాహి మృత్యుంజయా!
ఈక్షాహతానంగ-దాక్షాయణీనాథ-మోక్షాకృతే-
పాహి మృత్యుంజయా!

04. ఉక్లేశ సంచార-యక్షేశ సన్మిత్ర-దక్షార్చితా!
పాహి మృత్యుంజయా!
ఊహాప థాతీత-మహాత్మ్య సంయుక్త-మోహాంతకా!
పాహి మృత్యుంజయా!

05. ఋద్ధి ప్రదాశేష బుద్ధి ప్రతారజ్ఞ-సిద్ధేశ్వరా!
పాహి మృత్యుంజయా!
ౠపర్వ తోత్తుంగ శృంగాంగ్ర సంగాంగ హేతో -
సదా పాహి మృత్యుంజయా!

06. ఌప్తాత్మ భక్తౌఘ సంఘాతి సంఘాతికారి ప్రహన్-
పాహి మృత్యుంజయా!
ౡతీకృతానేక పారాది కృత్యంత నీయాధునా-
పాహి మృత్యుంజయా!

07. ఏకాదశాకార-రాకేందు సంకాశ-శోకాంతకా-
పాహి మృత్యుంజయా!
ఐశ్వర్యధామార్క వైశ్వానరాభాస విశ్వాధికా-
పాహి మృత్యుంజయా!

08. ఓషధ్యధీశాంశు భూషాధి పాపౌఘ మోక్షప్రదా-
పాహి మృత్యుంజయా!
ఔద్ధత్యహీన-ప్రబుద్ధ ప్రభావ-ప్రబుద్ధాఖిలా-
పాహి మృత్యుంజయా!

09. అంబా సమాశ్లిష్ట-లంబోదరాపత్య-బింబాధరా-
పాహి మృత్యుంజయా!
అస్తోక కారుణ్య-దుస్తార సంసార-నిస్తారణా
పాహి మృత్యుంజయా!

10. కర్పూర గౌరోగ్ర సర్వాద్య కందర్ప దర్పాపహా-
పాహి మృత్యుంజయా!
ఖద్యోత నేత్రాగ్ని విద్యుద్గ్రహాక్షాది విద్యోదితా-
పాహి మృత్యుంజయా!

11. గంధేభ చర్మాంగ సక్తాంగ సంసార సింధుప్లవా-
పాహి మృత్యుంజయా!
ఘర్మాంశు సంకాశ-ధర్మైక సంప్రాప్య-శర్మప్రదా
పాహి మృత్యుంజయా!

12. జోత్పత్తి బీజాఖిలోత్పత్తి బీజామరాధీశ-
మాం పాహి మృత్యుంజయా!
చంద్రార్ధ చూడా మరుంనేత్ర కాంచీ నగేంద్రాలయా-
పాహి మృత్యుంజయా!

13. చంద శ్శిరోరత్న సందోహ సంవేద్య-మందస్మితా-
పాహి మృత్యుంజయా!
జన్మ క్షయాతీత-చిన్మాత్రమూర్తే-భవోన్మూలనా-
పాహి మృత్యుంజయా!

14. ఝణచ్చారు ఘంటా మణివ్రాత కాంచీ గుణశ్రేణికా-
పాహి మృత్యుంజయా!
ఞణిత్యష్ట చింతాంగ రంగ ప్రమోదాటనా నందకృత్-
పాహి మృత్యుంజయా!

15. టంకాతి టంకా మరున్నేత్ర భంగాంగనా సంగతా-
పాహి మృత్యుంజయా!
ఠాళీ మహాపాళి కేళీ తిరస్కార దారాణనా-
పాహి మృత్యుంజయా!

16. డోలాయ మానంత రంగీకృతానేక లాస్యేశ మాం
పాహిం మృత్యుంజయా!
ఢక్కధ్వని ధ్వాన దాహధ్వని భ్రాంత శత్రుత్వ మాం
పాహి మృత్యుంజయా!

17. ణాకారనేత్రాంత సంతోషితాత్మ శ్రితానంద మాం
పాహి మృత్యుంజయా!
తాపత్రయాత్యుగ్ర దావానలా–సాక్షి రూపావ్యయా–
పాహి మృత్యుంజయా!

18. స్థాణో–మురారాతి బాణోల్ల సత్పంచ బాణాంతకా –
పాహి మృత్యుంజయా!
దీనావ నాద్యంత హీనాగ మాంతైక మానోదితా –
పాహి మృత్యుంజయా!

19. ధాత్రీ ధరాధీశ పుత్రీ పరిష్వంగ చిత్రాకృతే –
పాహి మృత్యుంజయా!
నందీశవాహార విందాస నారాధ్య విందాకృతే –
పాహి మృత్యుంజయా!

Kiron Type Institute

20. పాపాంధకార ప్రదీపా ద్వయానంద రూపా ప్రభో!
పాహి మృత్యుంజయా!
ఫాలాంబ కానంత నీలోజ్జ్వల న్నేత్ర శూలాయుధా-
పాహి మృత్యుంజయా!

21. బాలార్క బింబాం శుభాస్వజ్జ టాజూటికా లంకృతా-
పాహి మృత్యుంజయా!
భోగీశ్వరా కల్ప యోగి ప్రియాభీష్ట భోగప్రదా-
పాహి మృత్యుంజయా!

22. మౌళిద్యున ద్యూర్మి మాలాజ టాజూటి కాళిప్రియా -
పాహి మృత్యుంజయా!
యజ్ఞేశ్వరా ఖండ తద్జానిథే దక్ష యజ్ఞాంతకా-
పాహి మృత్యుంజయా!

23. రాకేందుకోటి ప్రతీకాశ లోకాది సృద్వందితా -
పాహి మృత్యుంజయా!
లంకేశ వంద్యాంఘ్రి పంకేరుహా శేష శంకాపహా-
పాహి మృత్యుంజయా!

24. వాగీశ తూణీర వందారు మందార–శౌరిప్రియా –
పాహి మృత్యుంజయా!
శర్వా ఖిలాధార సర్వేశ గీర్వాణ గర్వాపహా –
పాహి మృత్యుంజయా!

25. షడ్వక్త్రతాత త్రిషాడ్గుణ్య లోకాది సృడ్వందితా–
పాహి మృత్యుంజయా!
సోమావతం సాంతరంగే స్వయంధామ సామప్రియా–
పాహి మృత్యుంజయా!

26. హేలా నిగీర్ణోగ్ర హాలా హలాసహ్య కాలాంతకా–
పాహి మృత్యుంజయా!
ళాణీ ధరాధీశ బాణాసనా పాస్త శోణాకృతే–
పాహి మృత్యుంజయా!

27. క్షిత్యంబు తేజో మరుద్వ్యోమ సోమాత్మ సత్యాకృతే–
పాహి మృత్యుజయా!
ఈశార్చి తాంఘ్రే మహేశా ఖిలావాస కాశీపతే–
పాహి మృత్యుంజయా!

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

28. శంభో! మహాదేవ! శంభో మహాదేవ!
శంభో! మహాదేవ! గంగాధరా!
మృత్యుంజయా! పాహి మృత్యుంజయా!
పాహి మృత్యుంజయా! పాహి మృత్యుంజయా!
శంభో! మహాదేవ! శంభో మహాదేవ!
శంభో! మహాదేవ! గంగాధరా!
మృత్యుంజయా! పాహి మృత్యుంజయా!
పాహి మృత్యుంజయా! పాహి మృత్యుంజయా!

-=-=-=-=-=-=-=-=-

- - ఇతి " శ్రీ మృత్యుంజయ స్తోత్రమ్ " సంపూర్ణమ్ - -

Kiron Type Institute




(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)